**కథ**

# 'మెరుపు తళ తళ మంటోంది
# నా గుండె గుబ గుబ మంటోంది'

**వెనక నుంచి కవిత్వం వినిపిస్తోంది. తల తిప్పనక్కర్లేదు. అది రాజేష్ కంఠమని తెలుస్తూనే వుంది. మొదలైంది వీడి గోల. కనీసం ఐదు నిమిషాలు భరించాలి అనుకుంది సుస్మిత.**

ఈమధ్యనే రాజేష్ తండ్రికి ట్రా ఫర్ కావటంతో ఆ కుటుంబమంతా ఊరు వచ్చారు. ఖర్మకొద్దీ వాళ్ళు అద్దెకు గిన ఇల్లు తమ ఇంటికి నాలుగిళ్ళు ఇవతల ఉం. వచ్చిన వారం రోజులు దాటిన దగ్గర్నుంచీ వెంటపడ్డాడు వీడు. కొత్తగా స్నేహితులైన రో నలుగురు కుర్రాళ్ళతో కలిసి రోజుకో రక కవిత్వం వినిపిస్తుంటాడు. కుర్రాడికి అనుకర బు నచ్చ వేమో సినిమా పాటల జోలికి పోడు. కొంత నయం!

పళ్ళు పట పట కొరుక్కుంటూ నడకలో వేగం పెంచింది సుస్మిత.

'ఆ నడక చూడు
నలిగిపోయే నడుం చూడు
నడుం మీది వంపు చూడు
వంపులోన వయ్యారం చూడు...'

లయబద్ధంగా చప్పట్లు వినిపిస్తున్నా యి.

'వీడికో అక్క కూడా వుంది. పే అరుణ. నాలుగు రోజుల క్రితం ఆమెతో తనకు రిచయమైంది. ఇలా పరాయి ఆడపిల్ల వెం పడేటప్పుడు ఇలాంటి మగాళ్ళకు తమకూ క్కాచెల్లెళ్ళున్నారని గుర్తురాదు కాబోలు' క ా అనుకుంది సుస్మిత.

ఉన్నట్టుండి వేగంగా సుస్మిత పక్కకు వచ్చాడు రాజేష్. అది ఊహించని ఘటన కావడంతో అదిరిపడి ఏం చెయ్యా తోచక అలా స్థాణువులా నిల్చుండిపోయిందా.

''హాయ్ డియర్! ఐ లైక్యూ, స్వాతంత్రం ఇందిరాపార్కుకి రాకూడదూ'' చేతులు వెనక్కు కట్టుకుని మూతిని సున్నా చుట్టి ముందుకు వంగుతూ అన్నాడు.

అప్పటికి తేరుకుంది సుస్మిత 'టప్'' అంటూనే పక్కకు తప్పుకుని అటు వచ్చిన ఆటో ఎక్కేసింది. వెనుకనుంచి రాజ గ్యాంగ్ చేసే అల్లరి వినిపిస్తూనే వుంది. ఇ వూరుకుంటే లాభం లేదు, తన మౌనం వాడి ప్రోత్సాహంలా కన్పిస్తోంది. ఏదైనా చెయా అనుకుంది.

అరుణ గుర్తొచ్చింది.

★ ★ ★

''రాజేష్! రాజేష్!'' విసురుగా లోపలకు వచ్చింది అరుణ. అసలే ఎర్రని ఆమె ముఖం మరింత ఎర్రబారి ఉంది.

''ఏమైందక్కా?'' ఆందోళనగా లేచి నిల్చున్నాడు రాజేష్, చూస్తున్న స్టార్ ఛానెల్ ఆఫ్ చేస్తూ.

''స్కౌండ్రల్. వాడెవరో మరో నలుగురు

# పువ్వుకంటే హీనమైనవాడు

గాడిదల్ని వెంటేసుకుని నావెంట పడ్డాడు. నేనో మెరుపునట, నా తళ తళలకు వాడి గుండె గుబ గుబ మంటోందిట. నా నడకలో ఒంపులూ, ఒయ్యారాలూ చూస్తున్నాట్ట. పార్కుకి రా డ్యూయెట్లు పాడుకుందాం అంటున్నాడు''

''ఎవడు వాడు. ఛంపేస్తాను వెధవని'' ఉద్రేకంగా అరిచాడు రాజేష్.

''ఏం చేస్తావూ'' గడ్డం కింది చెయ్యాన్చి తమ్ముడి వంక వింతగా చూస్తూ తాపీగా అడిగింది అరుణ.

''ముందు వాడెవడో చెప్పమంటుంటే ఏంటా ప్రశ్నలు. ముందు వాడి అంతు చూసేస్తాను'' మళ్ళీ అరిచాడు.

''ఎందుకురా అంతపని చెయ్యడం?''

''ఎందుకేమిటి? నా అక్కను అవమానిస్తే ఊరుకోవడానికి నేనేం చవటనా?''

''ఓహో నేను నీ అక్కను కాబట్టి నన్నెవడైనా కామెంట్ చేస్తే వాడి అంతు చూస్తావన్న మాట. ఒకవేళ నేను నీ అక్కను కాకుండా ఉండి, నీకేవిధంగానూ సంబంధం లేని ఒక ఆడపిల్లననుకో అప్పుడు నువ్వే ముందుగా నా వెంట పడతావనుకుంటాను'' మరింత తాపీగా అడిగింది అరుణ సూటిగా రాజేష్ ముఖంలోకి చూస్తూ.

''అసలేం మాట్లాడుతున్నావు నువ్వు. జోలికి వచ్చిన వాడెవడో చెప్పమంటే స చెప్తావేం'' అక్క మాటలు జీర్ణం కాక విసుక్కున్నాడు రాజేష్.

''సొద కాదురా ఇది ఓ ఆడపిల్ల బాధ. సుస్మిత... అదేరా మన ఇంటికి నాలుగో ఇంట్లో వుంటున్న నారాయణరావుగారి అమ్మాయి. ఆ అమ్మాయిని నువ్వన్న మాటలే గదరా వాడెవడో నన్నన్నాడని చెప్పాను. అవే మాటలు నువ్వంటే ఎలాంటి తప్పూ లేనప్పుడు ఇంకొకడెవడో అవే మాటలు నన్నంటే తప్పెందుకవుతుంది. అసలు నీకంత ఆవేశం ఎందుకొచ్చింది?'' ప్రశ్నించింది అరుణ.

గతుక్కుమన్నాడు రాజేష్. అంటే ఆ పిల్ల అక్కకన్నీ చెప్పేసిందన్న మాట. అయినా బింకం వదలలేదు. సూటిగా చూడలేక కళ్ళు పక్కకు తిప్పి గొణిగాడు.

''అది నా సొంత విషయం. అయినా ఏదో సరదాకంటే...''

''అంటే మాటపడ్డవాళ్ళు బాధపడుతూ వుంటే నీకు సరదా అన్న మాట. అయినా ఆడపిల్లల్ని ఏడ్పించటం, వాళ్ళ బాధ చూసి ఆనందించడం అదేం శాడిస్టిక్ సరదారా మీ మగాళ్ళకి. మరోమాట, అయినా ఆ పిల్ల బాధ నీకు ఆనందం కల్గిస్తున్నప్పుడు నువ్వు అలా ఆనందపడుతున్నప్పుడు నన్ను కూడా మరెవడో ఏడ్పించి నీలానే సరదా తీర్చుకునే అవకాశాలుండొచ్చనే ఆలోచన నీకు రాలేదురా. పైగా సొంత విషయం అంటూ బుకాయింపు ఒకటి. అసలు ఓ ఆడపిల్ల వెంటపడి వేధించడం నీ సొంత విషయం ఎలా అయిందో?'' బుగ్గన వేలుపెట్టుకుని మరీ అడిగింది అరుణ.

''ఆ అమ్మాయిని నేను ప్రేమిస్తున్నాను'' గోడవైపు తిరిగి చెప్పాడు రాజేష్.

కళ్ళు పెద్దవి చేసి చూసింది అరుణ.

''అలాగా. ఇంతకీ అది సరదా తీర్చుకునే ప్రేమా లేక పెళ్ళివరకూ పోయే ప్రేమా?''

''నేనా అమ్మాయికి అన్యాయం చెయ్యను. పెళ్ళి చేసుకునే ఉద్దేశంతోనే ప్రేమిస్తున్నాను''

''అలాగా! నీ చదువు ఈ సంవత్సరంతో అయిపోతుంది. చదువవగానే ఉద్యోగం వెదుక్కుంటూ వస్తుందనే ధైర్యం నీకుంది. సిన్సియర్‌గా తనని నువ్వు ప్రేమిస్తున్నావనే అనుకుందాం. మరి ఓ నలుగురు ఆకతాయిలతో కలిసి ఆ అమ్మాయిని వేధించడం దేనికి?'' అడిగింది అరుణ.

''సరదాగా రెండు మాటలంటే వేధించడం

అవుతుందా?'' ముందిగా తన ప్రవర్తనను సమర్థించుకోబోయాడు రాజేష్.


కోపంగా చూసింది అరుణ.

''అసలు మీ మగాళ్ళు ఆడపిల్లల గురించి ఏమనుకుంటార్రా. ఓ ఆడపిల్ల మెదడున్న మనిషిలా కాక 'కీ' ఇస్తే ఆడే ఆట బొమ్మలా కన్పిస్తుందా మీ కంటికి. ఓ నాలుగు పిచ్చి సినిమాల్లో ఓ మంద వేసే డాన్సులు చూసి, టీజింగ్ చెయ్యడమే ప్రేమించడం అనుకుంటారా మీరు. సినిమాల్లో ఆడే ఆడపిల్లను మీ లాంటి ఓ మగాడు సృష్టిస్తాడు. కాని ఆ బ్రహ్మ సృష్టించిన ప్రతి ఆడపిల్లకు వ్యక్తిత్వం ఉంటుందిరా. ప్రతి ఆడపిల్లా తన కాబోయే జీవిత భాగస్వామి గురించి ఆలోచించగల శక్తీ, ఎంపిక చేసుకోగల స్వేచ్ఛా మీ మగాళ్ళకు లానే ప్రకృతి సహజంగా కలిగి వుంది. నీకు తెలుసా? వెంటాడి వేధించే వాడ్ని ఏ ఆడపిల్లా హీరో అనుకోదు. ...నని నలుగురి ముందూ న్యూనత పరిచేవా...త్తి ఏ ఆడపిల్లా ఇష్టపడదు. ఇప్పుడైనా అర్థం చేసుకో. నువ్వు ప్రేమించానంటూ వెంటపడి ...జ్ చెయ్యగానే ఓహో దొరికాడు ఇంతో... మగాడు అని సినిమాల్లోలా గింగిరాలు కొట్టదురా ఏ ఆడపిల్లా''

''ఏం? నాకేం తక్కువ'' చివ్వున తలెత్తి రోషంగా చూశాడు రాజేష్.

''నిజం చెప్పాలంటే మగతనం తక్కువ. 'నువ్వు నాకు నచ్చావ్. నేను నీకు నచ్చానా' అని వచ్చిన ఆడపిల్లను ఒంటరిగా పోయి అడగలేని వాడివి. అలా అడిగేముందు ఓ ఉద్యోగమూ, స్థాయా సంపాదించనివాడివి. నిన్ను మగాడిగా ఎలా చూస్తుంది ఏ ఆడపిల్లయినా'' కోపంగా అంది అరుణ.

వాడిపోయిన తమ్ముడి ముఖం చూస్తూ మళ్ళీ తనే ''అసలు ఓ నలుగురు గాడిదల్ని వెంటేసుకుని, ప్రేమించానంటూ వెంటపడగానే ఆడపిల్లలు లైన్లో నిల్చోవాలని కాబోలు మీ ఉద్దేశం. పోనీ అలానే ఎవడో పనికిమాలిన వాడు నీలాగానే ప్రేమించానంటూ నావెంట పడ్డాడనుకో. నేనూ ఓహో వరించి వచ్చాడు వీర యువకుడు అని వాడి వెంట పడి తిరగనా?''



''నువ్వట్లా ఎందుకు చేస్తావు. బాగా చదువుకున్న దానివి. ఆలోచించగలదానివి'' నసిగాడు రాజేష్.

''అదేరా నువ్వూ నీలాంటి వాళ్ళూ తెలుసుకోవలసింది. ఈనాటి ఆడపిల్ల వ్యక్తిత్వం కలిగి వున్నది. తనకంటూ అభిప్రాయాలున్నది. తన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోగల శక్తి సామర్థ్యాలున్నది. అన్నింటికీ మించి తనకంటూ ఇష్టాయిష్టాలున్నది. నువ్వో అమ్మాయిని ఇష్టపడినంత మాత్రాన ఆ అమ్మాయికి నువ్వే గతికాదు. ఇంతకూ సుస్మితను నువ్వు నిజంగా ప్రేమిస్తే, ఆ అమ్మాయే నీకు కావాలనుకుంటే, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోగలనన్న నమ్మకం నీకుంటే పోయి ధైర్యంగా ఆ అమ్మాయితో నీ మనసులోని మాట చెప్పు. ఆ అమ్మాయి నీ ప్రపోజల్ను అంగీకరించలేదనుకో, ఆమెకూ నిర్ణయం తీసుకోగల వ్యక్తిత్వం, స్వేచ్ఛ ఉన్నాయనే వాస్తవాన్ని అంగీకరించి హుందాగా మౌనం వహించు.

మరోమాట! ఆడపిల్లను చూస్తేనే ఒకరకం పాడుబుద్ధి కొంతమంది మగాళ్ళలో ప్రవేశిస్తుంది. నువ్వన్నట్టు సరదా... సరదా కోసం ఓ ఆడపిల్లను ఏడ్పించబోయే ముందు ఆమె వ్యక్తిత్వం ఉన్న నీ సాటి మనిషని గుర్తించగలగాలి. అప్పుడు అమ్మా, అక్కా, చెల్లీ గుర్తుకు రాకపోయినా ఆడవాళ్ళపట్ల నువ్వు మర్యాదగానే ప్రవర్తించగలవు. అప్పటికీ ఆడదాన్ని సాటి మనిషిగా గౌరవించాలన్న ఆలోచన రాకపోతే నీ వ్యక్తిత్వం గురించి సందేహించవలసి వుంటుంది. వ్యక్తిత్వంలో లోపం ఉన్నవాడు పశువు కంటే హీనం'' అంది అరుణ ముగింపుగా.

అక్క ముఖంలో ఉదయించే సూర్యుని అరుణిమ కన్పిస్తోంది రాజేష్కు. నిదానంగా అతని మనసులో వెలుగు రేఖలు వ్యాపిస్తున్నాయి. ఉదయించే సూర్యుణ్ణి ఎవరాపగలరు? మబ్బు తెరల్లా అహం పొరలు విడిపోతాయి!

అరుణ లాంటి అక్కలు అందరికీ ఉంటే ఎంత బావుణ్ణు. *

**కట్నేని వేంకట కృష్ణారావు**